# అబద్ధాల కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

**బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు**

ఖమ్మం రూరల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

పిండిప్రోలులో నామా నాగేశ్వరావుకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

తిరుమలాయపాలెం, మే 1: ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని కాకరవాయి, పిండిప్రోలులో బుధవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన రుణమాఫీ, కల్యాణ లక్ష్మికి తులం బంగారం, ఆసరా పింఛన్ల పెంపు తదితర పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఐదు ఎకరాల ఉన్న రైతులకు సైతం ఇప్పటివరకూ రైతుబంధు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరువు తీసుకొచ్చిందని, కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా ఉన్న తెలంగాణ నేడు కరువు కాటకాలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా.. నాలుగు నెలల్లో చేసింది శూన్యమని అన్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నామా నాగేశ్వరావుకు ఓటు వేస్తే నాకు వేసినట్లేనని, స్థానికుడైన నామాను గెలిపించి నాన్ లోకల్ వ్యక్తిని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు ఆలిస్యం నాగేశ్వరరావు, వీరబోయిన మౌనిక, శ్రీనివాస్, చామకూరి రాజు, కొండబాల వెంకటేశ్వర్లు, పరికపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**ఖమ్మంరూరల్ మండలంలో..**

ఖమ్మం రూరల్, మే 1: బీఆర్ఎస్‌తోనే యావత్ తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని, పార్లమెంట్ ఎన్నికలల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ అందించాలని పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని యం.వెంకటయపాలెం, పెద్దతండా పంచాయతీల్లో మాజీ ఎమ్మెల్యే కందాళ్ల ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ హక్కులు, ప్రజల సమస్యల కోసం పార్లమెంట్‌లో కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. నిరంతరం ప్రజలకు అండగా ఉండేది గులాబీజెండా మాత్రమే అన్నారు.

## ఎన్నికల విధి నిర్వహణలో..

# పీవో, ఏపీవోల పాత్ర ఎంతో కీలకం

**తప్పలకు తావు లేకుండా ఎన్నికల విధులు పూర్తిచేయాలి**

**ఈసీ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియను నిర్వహించాలి**

**పీవో, ఏపీవో, ఓపీవోల శిక్షణ పరిశీలనలో కలెక్టర్**

మాట్లాడుతున్న కలెక్టర్, రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 1: ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపీవోలు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. తప్పులకు తావు లేకుండా ఎన్నికల విధులు పూర్తి చేయాలని, ఈసీ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. పాలేరు, మధిర, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పీవో, ఏపీవో, ఓవోవోలకు ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5:30గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు రాకుంటే 15 నిమిషాలు వేచి చూడాలని, కచ్చితంగా ఉదయం 5:45 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టాలని సూచించారు. జాగ్రత్తగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. డీఆర్‌వో రాజేశ్వరి, ఆర్డీవో ఎల్.రాజేందర్, ఏఎల్ఎంటీలు పాల్గొన్నారు.

**అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీలు**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వైరా అసెంబ్లీ సెగ్మెంట్ అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని బుధవారం చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఐడీవోసీ ఆవరణలోని ఈవీఎం, వీవీ ప్యాట్ల గోడౌన్‌లో బుధవారం చేపట్టిన ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున, అదనపు ఈవీఎంలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

## రూ.300 వచ్చేలా

# ఉపాధి పనులు చూపాలి

**రాష్ట్ర పరిశీలకుల బృందం**

**ప్రత్యేకాధికారి శేషుకుమార్**

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న స్టేట్ టీం ప్రత్యేకాధికారి శేషుకుమార్

కూసుమంచి, మే 1 : జాబ్‌కార్డున్న ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ.300 చొప్పున కూలి వచ్చే విధంగా అధికారులు పనులు చూపాలని, వేసవిలో పని ప్రదేశం వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పరిశీలకుల బృందం ప్రత్యేకాధికారి శేషుకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గంగదేవి చెరువులో సుమారు 350 మంది కూలీలు పూడికతీత పనులు చేస్తుండగా.. పనుల తీరును ఆయన పరిశీలించారు. కూలి డబ్బులు ఖాతాల్లో పడుతున్నాయా? పనికి సకాలంలో వస్తున్నారా? పని జరిగే ప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు? అవి బాగున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఇంకా పనులు అడిగితే ఇవ్వడం లేదా? రోజుకు ఎంత మంది పని చేస్తున్నారు? అనే విషయాలను మేట్‌లు, సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ కోసం షామియానాలు, వైద్య కిట్‌లు లేకపోతే వెంటనే అధికారులకు తెలపాలన్నారు. జిల్లావ్యాప్తంగా పనుల విషయంలో కూలీలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు. వేసవి అంతా ఉపాధిహామీ పనులు జరుగుతాయని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకుడు ఆంజనేయులు, డీఆర్‌డీవో శిరీష, ఏపీడీ శ్రీదేవి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో అప్పారావు, ఈసీ కరుణ, టీఏ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులారా.. ఏకం కండి

ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. శ్రమ దోపిడీ విముక్తికై పోరాడండి'..అంటూ కార్మిక సంఘాల నేతలు నినదించారు. 'కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించండి' అంటూ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వివిధ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బుధవారం వేడుకలు నిర్వహించారు. కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ.. అనేక పోరాటాల ఫలితంగానే కార్మికులు హక్కులు సాధించుకున్నారని వివరించారు. ఖమ్మం ఏఎంసీ వద్ద కార్మిక సంఘం నిర్వహించిన ర్యాలీలు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఆయా సంఘాల నాయకులు పాల్గొని కార్మిక జెండాలను ఎగురవేశారు.

– నమస్తే నట్‌వర్క్

ఖమ్మం వ్యవసాయం : ఐఎన్‌టీయూసీ ర్యాలీలో పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి

నేలకొండపల్లిలో మేడే ఉత్సవాలు

రఘునాథపాలెం : జెండా ఎగురవేస్తున్న కార్మికులు

సత్తుపల్లి టౌన్ : సత్తుపల్లిలో మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వైరాటౌన్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 1: లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాలపై ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ఈ వీసీలో ఖమ్మం నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. ఓటర్ల తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు అందజేశామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇతర అధికారులు ఎం.రాజేశ్వరి, వినోద్, సన్యాసయ్య, శ్రీనివాసరెడ్డి, రాజేందర్, మధు, అరుణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నాం: ఎస్ఈ

నగరంలోని మమత రోడ్డులో సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ

మామిళ్లగూడెం, మే 1: జిల్లాలో అన్ని కేటగిరీల విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన కరెంటును సరఫరా చేస్తున్నామని ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సురేందర్ తెలిపారు. నగరంలోని మమత రోడ్‌లో ఉన్న సబ్ స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా బహుళ అంతస్తులు, వాణిజ్య సముదాయాలు ఉన్నందున దానికి అనుగుణంగా విద్యుత్ సర్వీసుల సంఖ్య పెరిగిందని అన్నారు. దీంతో వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందన్నారు. ఈ లోడ్‌కు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అదనంగా నూతనంగా మరో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు నగరంలో మరికొన్ని ప్రాంతాల్లోనూ ఇంకొన్ని ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు బాబురావు, భద్రు, రామారావు, రమేశ్, నాగార్జున, మౌనిక పాల్గొన్నారు.

## 'శాంతిభద్రతలకు విఘాతం కలగొద్దు'

ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న అదనపు డీసీపీ ప్రసాదరావు

రఘునాథపాలెం, మే 1: శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా తమ శాఖ పనిచేస్తోందని అదనపు డీసీపీ ప్రసాదరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రఘునాథపాలెంలో కేంద్ర పోలీస్ బలగాలతో బుధవారం ఆయన ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్
6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఆరు పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు

కూసుమంచి, మే 1: మండలలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల్లో 90 శాతం మంది విద్యార్థు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 551 మంది విద్యార్థులకు గాను 496 మంది ఉత్తీర్ణులయ్యారని, నాయకన్‌గూడెం, కోదాడ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న గురుకుల పాఠశాలలు, ఈశ్వరమాధారం, పాలేరు హైస్కూళ్లు, కూసుమంచి రెయిన్‌బో, పాలేరు వివేకానందలో పాఠశాలలో 100 శాతం ఫలితాలు వచ్చాయని ఎంఈవో రామాచారి తెలిపారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బాణోత్ స్వాతికి 10 జీపీఏ సాధించి ప్రథమంగా నిలిచింది.

## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వేంసూరు, మే 1: మండల పరిధిలోని జయలక్ష్మీపురంలో దళితవాడలో ముత్యాలమ్మతల్లి ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సండ్రను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సురేష్, సుధాకర్, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, విజయ్ పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

రఘునాథపాలెం, మే 1: యువకుడు అదృశ్యమైన ఘటనపై ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం కవిరాజ్‌నగర్‌కు చెందిన సోమోజు శివకృష్ణ (26) కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. గత నెల 25న శివకృష్ణ తిరుపతిలో ఉండే తన స్నేహితుడు మురళి ఇంట్లో జరిగే శుభకార్యానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శివకృష్ణ తల్లి కళావతి పోలీసులను ఆశ్రయించింది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

రఘునాథపాలెం, మే 1: ఆటోను వాహనం ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఖమ్మం బల్లేపల్లి సెంటర్‌లో బుధవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం బాలప్పేటకు చెందిన అజ్మీరా శ్రీను తన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని ఖమ్మం వెళ్తున్నాడు. ఈ క్రమంలో బల్లేపల్లి సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా ఇల్లెందు నుంచి ఖమ్మం వస్తున్న వాహనం వేగంగా వచ్చి ఇతడి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు.

## ఆపన్నహస్తం అందించరూ..

కొడుకును బతికించాలని వేడుకుంటున్న తల్లి ఝాన్సీ

రఘునాథపాలెం, మే 1: మండలంలోని బూడిదంపాడు గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన యువకుడు కేలోతు లక్ష్మీగణేశ్ (24) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అయితే, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఆర్థిక సాయం అందించి తన కొడుకును బతికించాలని ఆ నిరుపేద యువకుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. లక్ష్మీగణేశ్ ఎంఎస్‌సీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నాడు. రెండు కిడ్నీలూ దెబ్బతిన్నట్లు వైద్యులు తేల్చారు. వారి సూచనల మేరకు వెంటనే హైదరాబాద్ ఆసుపత్రిలో చేరాడు. కొడుకుని బతికించుకునేందుకు తల్లిదండ్రులు రూ.6 లక్షలు అప్పులు చేసి చికిత్స చేయించారు. అయినా నయం కాలేదు. అయితే, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని వైద్యులు చెప్పడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయాల్సి వస్తోందని, ఆర్థిక సాయం అందించి బతికించాలని వేడుకుంటున్నారు. 7386656255 నెంబర్‌కు ఆర్థిక సాయం పంపాలని కోరుతున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ

వేంసూరు, మే 1 : మండలంలోని జయలక్ష్మీపురం గ్రామంలో శ్రీమహాలక్ష్మి స్వరూపిణి ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, పొంగులేటి శ్రీలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లింగపాలెం గ్రామంలో అనారోగ్యానికి గురైన రాయల చెన్నారావు, ప్రమాదంలో గాయపడిన జొన్నధుల కోటేశ్వరరావును పరామర్శించారు.

## జేవీఆర్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి బహుమతి

సత్తుపల్లి, మే 1 : 2023-24 జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో జేవీఆర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పాలన శాస్త్రవిభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. హైదరాబాద్‌లో బుధవారం సంస్కృతి, రాజ్‌భవన్ కమ్యూనిటీ హాల్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీ, కళాశాల విద్యాశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం చేతులమీదుగా జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి షేక్ పీర్‌సాహెబ్, బీఏ విద్యార్థులు ఎం.ఆదర్శ్, పి.వెంకట్, ఎస్.అనిల్‌కుమార్, పి.గోపిచంద్, పి.ఆదిత్య రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతితో పాటు రూ.21 వేలు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

## 'మిస్ట్'లో ముగిసిన వర్క్‌షాప్

సత్తుపల్లి టౌన్, మే 1: మండలంలోని కొత్తూరు మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో మూడ్రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్, ఏకథాన్ కార్యక్రమం బుధవారం ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. బీటెక్ 2, 3వ సంవత్సరం విద్యను అభ్యసించే సీఎస్‌సీ విద్యార్థులకు డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌పై మూడ్రోజులపాటు వర్క్‌షాప్, హాకథాన్ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డీన్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.రామచందర్‌రావు, సీఎస్సీ విభాగాధిపతి మారేశ్వరరావు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ రాజాజాకబ్ పాల్గొన్నారు.

## 'నియోజకవర్గం తెలియనోళ్లకు టికెట్లివ్వడం హేయం'

మామిళ్లగూడెం, మే 1: నియోజకవర్గ భౌగోళిన, నైసర్గిక స్వరూపాలు వాళ్లకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు టికెట్లు ఇవ్వడం హేయమైన చర్య అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎర్రా కామేశ్ విమర్శించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్లుగా పార్టీ జెండాలు మోస్తున్న కార్యకర్తలను విస్మరించడం కాంగ్రెస్ పార్టీ పరాయి పాలనకు నిదర్శనమని విమర్శించారు. అలాగే, బీజేపీ అభ్యర్థి ఓడిపోతే మళ్లీ విదేశాలకు వెళ్లిపోతాడని విమర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, మే 1: ఖమ్మం మమత రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సర్వీసు పనుల కారణంగా ఆ సబ్‌స్టేషన్ ఫీడర్ల పరిధిలో గురువారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏడీఈ-2 రమేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మమతా రోడ్, ఖానాపురం, అల్లిపురం సబ్‌స్టేషన్ పరిధిలో నిర్ణీత సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

## నేషనల్ నెట్‌బాల్ టీంకు 'విజయ' విద్యార్థి

కొణిజర్ల, మే 1 : మండల పరిధిలోని తనికెళ్లలో గల విజయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎ.కార్తీక్ నెట్‌బాల్ క్రీడలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ తరపున నేషనల్ టీంకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికయ్యాడు. ఈ నెల 3 నుంచి 7 వరకు కేరళలో జరిగే నేషనల్ గేమ్స్‌లో పాల్గొననున్నాడు. రాష్ట్రస్థాయికి ఎంపికకావడం పట్ల కళాశాల చైర్‌పర్సన్ పీ.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, కళాశాల పీడీ వెంకటస్వామి అభినందించారు.

## సైబర్ నేరాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

కొణిజర్ల, మే 1: మండలంలోని తనికెళ్లలో గల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ జాగృతి దివాస్‌ను పురస్కరించుకొని విద్యార్థులకు సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎం.విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం.ప్రసాద్ 'సైబర్ క్రైం, ఇన్ఫర్మేషన్ అండ్ సొసైటీ' అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో మోసాలకు గురైతే 1930కు డయల్ చేయాలని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శేష జీవితం ఆనందంగా సాగాలి

మధిర, మే 1: ఉద్యోగ విరమణ చేసిన వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ చిట్టిమూలం అశోక్‌కుమార్ కోరారు. బుధవారం మధిర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తాటికొండ సత్యానందం ఉద్యోగ విరమణ కార్యక్రమం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ దెందుకూరులో జరిగింది. అధికారులు, సిబ్బంది సత్యానందం దంపతులను ఘనంగా సన్మానించారు. గిరిధర్, ఆనంద్, ప్రభాకర్, రాంకిశోర్‌రెడ్డి, రవికుమార్, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

సత్తుపల్లి టౌన్, మే 1: లైన్ బుడోకాన్ కరాటే హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కరాటే శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ప్రారంభించారు. గణేశ్, వెంకట్రావు, బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్, రాజరత్నాచారి, సలీం పాల్గొన్నారు.

## మనోజ్‌కుమార్‌కు సన్మానం

వైరారూరల్, మే 1: జూనియర్ ఇంటర్ ఫలితాల్లో స్నానాలలక్ష్మీపురం గ్రామానికి చెందిన దరపల్లి మనోజ్‌కుమార్‌కు 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినందుకు గ్రామస్తులు సన్మానించారు. అమ్మిక రామారావు, కోటూరి వెంకటేశ్వర్లు, దురిశెట్టి గోవిందరావు, కొనకాల సాయికుమార్, చుండూరు రవి, అమ్మిక ప్రసాద్, బొమ్మిడాల కృష్ణ, సుల్తాన్, మణిబాబు, శ్రీనివాస్, శ